విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 14 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఓటర్ల నాడీ అర్ధమయ్యేనా...?

- తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు
- సామాజిక వర్గాలతో సమ్మేళనాలు
- గెలుపుకోసం ఎత్తులకు పైఎత్తులు
- సామాజిక వర్గాలకు గళ్లు, కమిటీ హాళ్లు, ఇతర వాటికోసం లక్షల్లో డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకోసం పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఓటర్ల నాడి తెలుసుకునేందుకు తర్జన భర్జన పడుతున్నారు. దీనికోసం పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ సర్వేల బృందాల ద్వారా ఓటర్ల నాడి ఎలా ఉందో పట్టుకునేందుకు ఆరా తీస్తున్నారు. ఓటర్లు ఎప్పుడు గ్రామాల్లో ఒకలా పట్టణంలో మరోలా ఉండటం సర్వసాధారణం. అయితే ఈ దఫా ఏ ఒక్కరూ ఓటర్ల అభిప్రాయాలను అంచనా వేయలేక తలలు పట్టుకుంటున్నారు. తమకొచ్చిన సర్వేల ఆధారంగా లేదా నమ్మకమైన అనుచరుల మాటల ద్వారా ఓటర్ల నాడి తెలుసుకునేందుకు దృష్టి కేంద్రీకరించారు. గ్రామాల్లో కాలనీల వారీగా పట్టణాల్లో డివిజన్ల వారీగా సామాజక వర్గాల వారీగా ఎక్కడికక్కడ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తమకు అనుకూలంగా ఓటర్లను మార్చుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది ఓటర్లు కూడా పోటీలో ఉన్న అభ్యర్థులను తమకు ఇది కావాలి ఇదిస్తేనే మీకు మద్దతు తెలియచేస్తామంటూ డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. వారు అంచనాలకు ఏ విధంగా ఉంటాయో వీటికనుగుణంగా అభ్యర్థులు పావులు ఎలా కుదుపుకుకోవాలో అర్ధంకాక తర్జన భర్జన పడటం అభ్యర్ధుల వంతైంది. ఈసారి జరిగే ఎన్నికలు వైకాపా, తెలుగుదేశం పార్టీకి జీవన్మరణం ఎన్నికలు. తెలుగుదేశం పార్టీని చిత్తుగా ఓడించి ఆ పార్టీని రాష్ట్రంలో ఖాళీ చేయాలని వైకాపా భావిస్తుంది. దీనికోసం సామ దాన దండోపాయాలు ఉపయోగిస్తున్నారు. అధికారంలో వైసీపీ ఉండటంతో కొంత అధికారుల అండదండలు పోలీసుల మద్దతు కూడా వీరికి ఉందని చెప్పవచ్చు. దీంతో డబ్బు, మద్యాన్ని పరవళ్లు తొక్కిస్తూ గెలుపే లక్ష్యంగా అటు ప్రచారంలోను దూసుకుపోతున్నారు. మరోపక్క వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అథోగతిపాలవుతుందని మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టీపై అక్రమ కేసులు బనాయించి ఆర్థిక మూలాలను మరింత దెబ్బతీస్తారన్న భయంతో టీడీపీ నేతలు ఉన్నారు. దీంతో ఎలాగైనా ఈ ఎన్నికల్లో వైసీపీని ఓడించి తమ సత్తాను చాటుకోవాలని తెలుగుదేశం భావిస్తుంది. దీనిలో భాగంగానే ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ సఫలీకృతమైంది. కొత్తవారికి అవకాశం ఇవ్వకుండా పాతవారికే టీడీపీ టిక్కెట్లు కేటాయించింది. ఇది తెలుగుదేశం పార్టీకి కలసొచ్చే అవకాశం. తెలుగుదేశం పార్టీ అభ్యర్ధులు కొత్తగా పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇప్పటికే ఆ నియోజకవర్గాల్లో ఒకటి రెండు సార్లు పోటీ చేసి

మిగతా 2 లో ...

డెల్టా,సాగర్ కాలువ ద్వారా

తాగునీటి చెరువులు నింపాలి

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.సాగర్ నీటి విడుదల, విద్యుత్ సరఫరా,ఉపాధి హామీ పథకం అమలు తీరుపై జిల్లా,మండల స్థాయి అధికారులతో శనివారం ఆయన బాపట్ల నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.పశ్చిమ కృష్ణా డెల్టా,సాగర్ కాల్వల ద్వారా ఈనెల 17వ తేది వరకు తాగునీరు విడుదలవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.యుద్ధ ప్రాతిపదికన తాగునీటి చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు.ముందుగా కాల్వల గుర్తించిన తాగునీటి చెరువులన్ని పూర్తిగా నింపాలని బాపట్లకు నీరు విడుదల చేసినట్లు వివరించారు.తాగునీటి పైపులైన్లు, చెరువుల లీక్‌లను పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రజల తాగునీటి అవసరాల కోసం విడుదల చేసిన నీటిని పంట పొలాలు,చేపల చెరువులకు దారిమళ్లించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సాగర్ కాల్వలపై పోలీసులు గస్తీ తిరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ ను కలెక్టర్ ఆదేశించారు.జల వనరులను సంరక్షించుకోవడానికి మండల స్థాయిలో రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్,పంచాయతీశాఖలతో ప్రత్యేక టీములు నియమించామన్నారు.గ్రామస్థాయిలో ఏర్పాటుచేసిన టీమ్ లో వీఆర్వో,పంచాయతీ కార్యదర్శి,పోలీసులు ఉన్నారన్నారు. గుండ్లకమ్మకు నీరు విడుదల చేస్తామన్నారు.ఉపాధి హామీ పనులు విరివిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు 40 వేల మంది కూలీలకు పనులు కల్పించాలని లక్ష్యం కాగా ఆ మేరకు నిరుపేదలకు ఉపాధి కల్పించాలన్నారు. కనీసం రూ. 300లకు కూలి తగ్గకుండా చూడాలన్నారు.పనిచేసిన కూలీలకు సకాలంలో నగదు చెల్లింపులు ఉండాలన్నారు.అన్ని గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు చేపట్టాలన్నారు.యద్దనపూడి,చుండూరు, సంతమాగులూరు, చెరుకుపల్లి, చినగంజాం మండలాలలో పురోగతి లేకపోవడంపై సంబంధిత ఎంపీడీవోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు.సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జల వనరుల శాఖ,ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, పోలీస్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

హేమశ్రీ చదువు బాధ్యత నాదే

- అమర్నాథ్ తల్లిదండ్రులకు చంద్రబాబు హామీ

విశాలాంధ్ర - బాపట్ల : రేపల్లెలో ప్రజాగళం పర్యటనకు వెళ్లిన టీడీపీ అధినేత నారా చంద్రబాబును అమర్నాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు కలిశారు. గతేడాది తన అక్కను వేధిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించినందుకు అమర్నాథ్ గౌడ్ అనే పదో తరగతి విద్యార్థిపై పెట్రోల్ పోసి హత్యకు గురైయ్యారు. ఆ సమయంలో అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి టీడీపీ అండగానిలిచి పోరాటం చేసింది. బాధిత కటుంబానికి అప్పట్లో పార్టీ తరపున చంద్రబాబు రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించారు. హేమశ్రీ ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ప్రజాగళం కార్యక్రమానికి రేపల్లె వెళ్లిన చంద్రబాబును కుటుంబ సభ్యలతో వెళ్లి హేమశ్రీ కలిసింది. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. హేమశ్రీ ఉన్నత చదువులకు హామీ ఇచ్చారు. తాను పోలీస్ అవ్వాలనుకుంటున్నాని హేమశ్రీ చెప్పగా నువ్వు కష్టపడి చదవు అన్ని విధాగాలుగా అండగా ఉంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారు. వారితో పాటు స్థానిక ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఉన్నారు.

ప్రజాస్వామిక,లౌకిక,అదేశిక సూత్రాల పరిరక్షణకు ముందుకు రావాలి

8

కొండెపి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం: చెవిరెడ్డి

4

భర్తల గెలుపు కోసం సతులు ప్రచారం

విశాలాంధ్ర - బాపట్ల : పతుల గెలుపు కోసం సతులు ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా దూసుకుపోతున్నారు. టీడీపీ అసెంబ్లీ అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ సతీమణి హరికుమారి, ఎంపీ అభ్యర్ధి తన్నెటి కృష్ణప్రసాద్ సతీమణి శీరిషాలు శనివారం బాపట్లలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 24 వ వార్డులో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ప్రచారంలో అడుగడుగునా జన నీరాజనాలతో జోరందుకుంది. ఈ సందర్భంగా వేగేశన హరికుమారి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నరేంద్ర వర్మ , ఎంపీగా కృష్ణ ప్రసాద్ గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత దేశ ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప నాయకులు మోదీ, చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజాసేవ చేసేందుకొచ్చిన ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ , ఎమ్మెల్యేగా నరేంద్ర వర్మ సైకిల్ గుర్తుకి ఓటేసి

గెలిపించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ ప్రజలు ఓ మంచి నాయకుడ్ని చూసి 5ఏళ్ళు అయ్యిందని ఓ సేవా మూర్తిని తమ ప్రజా ప్రతినిథిగా ఎన్నుకునేందుకు తహతహ లాడుతున్నారని తెలుగుదేశం కూటమి ప్రచారంలో భాగంగా స్వచ్ఛందంగా తరలి వస్తోన్న జనాభిమానాన్ని చూస్తోంటే ఇట్టే అర్ధమవుతోందన్నారు. పసుపు జెండాను చూస్తే చాలు జనాలు అభిమానంతో ఊగిపోతున్నారన్నారు. పల్లె, పట్టణం, ఊరూ వాడా అనే తేడా లేకుండా టీడీపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ గెలిపించుకునేందుకు నేను సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారని తెలిపారు. 1983లో నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పుడు ప్రచారం సమయంలో జనం ఎలాగైతే జయ జయద్వానాలు పలికారో అదే తీరు ప్రస్తుతం బాపట్లలో కనబడుతోందని చెప్పుకోచ్చారు. ఓ వైపు జన సైనికులు, మరోవైపు బీజేపీ కార్యకర్తలు ,అభిమానులు, మూడు పార్టీల నాయకులు విజయమే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రన్న పాలన రావాలని, సంకీర్ణ కూటమి విజయ భావుటా ఎగురవెయ్యాలని కోరుకోని ప్రజలు లేరు. అయిదేళ్ల పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాల ప్రజలు సంకీర్ణ కూటమి గెలుపును కాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల నాడీ అర్థమయ్యేనా...?

మొదటి పేజీ తరువాయి

సుపరిచితులయ్యారు. ఈసారి ఎంత ఖర్చు అయినా భరాయించి గెలుపే లక్ష్యంగా టీడీపీ నేతలు ముందుకెళ్తున్నారు. వైసీపీలో అభ్యర్థులను అటు ఇటు మార్చి కొంత గందరగోళ వాతావరణాన్ని సృష్టించినప్పటికీ ప్రస్తుతానికి సద్దుమణిగింది. వారు కూడా ఆయా గ్రామాల్లో అందరినీ కలుపుకొని ముందుకెళ్తున్నారు.

ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఈసారి ఎన్ని కోట్లయినా ఖర్చుకు వెనుకాడరన్న ఓటర్లు తమ సామాజిక వర్గ ఓటర్లకు అవసరమైన గుళ్లకు, కళ్యాణ మండపాలకు, సామాజిక భవనాలకు లక్షల్లో డిమాండ్ చేస్తున్నారు. దర్శిలో ఒక సామాజిక వర్గం వారు మాకు 500 ఓట్లు ఉన్నాయి. మాకు చిన్నపాటి కళ్యాణమండపం కట్టుకుంటున్నాం. నిర్మానంలో ఉంది. అది పూర్తి కావాలంటే మరో 50 లక్షలు అవసరం ఆ 50 లక్షలు మీరు ఇస్తే మా 500 ఓట్లు మూకుమ్మడిగా మీ పార్టీకే వేస్తాం మీ ఆలోచన చెప్పండంటూ బహిరంగంగానే పోటీలో ఉన్న అభ్యర్థులను అడుగుతున్నారు. ఇలా అన్ని చోట్ల గుళ్లకు, కళ్యాణ మండపాలకు, ఇతర అవసరాలకు ఓటర్లు లక్షల్లో అభ్యర్థులను డిమాండ్ చేస్తున్నారు. గత ఎన్నికలకు భిన్నంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటర్లు కూడా తెలివి మీరారు. అభ్యర్థులు ఓట్లు సంపాదించుకోకపోతే ఎన్నికల్లో ఇంత ఖర్చు ఎందుకు పెడతారా, గెలిచిన తరువాత మన గురించి పట్టించుకుంటారో లేదో అవకాశం ఉన్నంత వరకు ఇప్పుడే మన డిమాండ్లను సాధించుకోవాలన్న ఆలోచనలకు వచ్చారు. ఈ క్రమంలోనే సామాజిక వర్గాల వారీగా సమ్మేళనాలు ఏర్పాటు చేసుకొని నాయకులను పిలిచి తమ డిమాండ్లను వారిముందు ఉంచుతున్నారు. అభ్యర్థులు కూడా చేసేదేమీ లేక వారి ముందు పెట్టిన డిమాండ్లను పరిష్కారం దిశగా అడుగులు ముందుకేస్తూ వారి ఓట్లను రాబట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం మీద ఈ సారి ఎన్నికల్లో అభ్యర్థులకు ఓటర్లు చుక్కలు చూపిస్తున్నారు.

దేశ చరిత్రలో చీకటి ఘట్టం
జలియన్‌వాలాబాగ్ మారణహోమం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ బహిరంగ ప్రదేశంలో నిరాయుధులైన భారతీయులపై బ్రిటీష్ సైనికులు అత్యంత దారుణంగా కాల్పులు జరిపి వందలాది మందిని శవాల గుట్టగా మార్చిన సంఘటన దేశ చరిత్రలో చీకటి ఘట్టమని సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'దేశ చరిత్రలో మాయనిమచ్చ జలియన్ వాలాబాగ్ ఉదంతం'పై శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ మారణకాండ జరిగి నేటికి 105 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ మారణ కాండలో అనేక వందల మంది మరణించటమే కాకుండా పెద్ద సంఖ్యలో గాయపడ్డారని తెలిపారు. ఈ సంఘటనతో భారతదేశ ఆధునిక చరిత్ర ఒక మలుపు తిరిగిందని, భారతీయులలో స్వాతంత్ర్య స్ఫూర్తిని మరింత బలపరిచిందన్నారు. భగత్‌సింగ్ విప్లవకారుడిగా మారటానికి ఈ సంఘటన ఒక కారణమని, అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ స్థలం ఇప్పుడు ఒక జాతీయ స్మారక చిహ్నం అన్నారు. సీనియర్ విశ్లేషకులు పి.ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వం ఆ రోజుల్లో రౌలత్ అనే చట్టం పేరుతో భారతీయులను అణచివేయటానికి, ఆంగ్ల పాలకులకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని నిర్బంధించటానికి దాడులు చేయటాన్ని నిరసిస్తూ జలియన్ వాలాబాగ్‌లోని ఒక తోటలో 20వేల మంది ప్రజలు సమావేశమయ్యారని, ఆ సమావేశంపై ఎటువంటి హెచ్చరిక లేకుండా కాల్పులు జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. కాల్పుల తరువాత చనిపోయిన వారిని, గాయపడిన వారిని నిర్ధాక్షిణ్యంగా వదిలేసి వెళ్ళిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటరత్నం, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు : మానవుడు అంతరిక్షంలోకి ప్రవేశించి నేటికి 62 సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించే స్టికర్స్‌ను అందజేశారు. ఎం.జస్వంత్, మహేష్, మహిరా, అఖిల్, సిరాజ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.క్లబ్ కార్య దర్శి జి.శాంతమూర్తి మాట్లాడుతూ యూరిగగారిన్ అంతరిక్షంలోకి ఎవరు వెళ్ళని మార్గంలో ప్ర వేశించి తిరిగి క్షేమంగా భూవాతావరణంలోకి వచ్చి అందరిని ఆశ్చర్యపరిచాడన్నారు.

ప్రజల స్పందన చూడలేకే
నాపై నిరాధారణ ఆరోపణలు

- వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర - వేమూరు : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనపై చేసినటువంటి నిరాధారణమైన ఆరోపణల పై చర్చించేందుకు తాను సిద్ధమని నక్కా ఆనందబాబు లేదా టిడిపి అధినేత చంద్రబాబు చర్చకు సిద్ధమా అని వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సవాల్ విసిరారు. శనివారం చావలి లో విలేకరులతో మాట్లాడుతూ తానేదో ప్యారాచూట్ ద్వారా నియోజకవర్గానికి దిగుమతి అయినట్లు పేర్కొంటున్న చంద్రబాబు నాయుడు చంద్రగిరి నుంచి కుప్పం ఎందుకు వెళ్లాడు, నారా లోకేష్ మంగళగిరిలో ఎందుకు పోటీ చేస్తున్నారు, ఆయన బామ్మర్ది బాలకృష్ణ అనంతపురంలో ఎందుకు పోటీ చేస్తున్నాడొ చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాసేవ చేసేందుకు వేమూరు నియోజకవర్గానికి రావడం జరిగింది అన్నారు. ఇక్కడ టిడిపి అభ్యర్థిగా ఉన్న ఆనంద్ బాబు ప్రజలకు అందుబాటులో లేకుండా గుంటూరులో ఉంటూ కేవలం ఓట్ల సమయంలోనే నియోజకవర్గానికి వస్తారని ప్రజలు తెలియజేస్తున్నారని వివరించారు.తను నాలుగు మాసాల క్రితం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వేమూరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఇక్కడే కాపురం ఉంటున్నట్టు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారని అటువంటి వ్యక్తిని సైకో జగన్ అంటూ అవాకులు చావాకులు పేలుతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు, వారి అధినేత చంద్రబాబు నాయుడు తమను దండుపాలెం బ్యాచ్ గా విమర్శిస్తున్నారని, ఎవరు రౌడీషీటర్లో, ఎవరు దండుపాలెం బ్యాచ్ నొ ప్రజల్లో తేల్చుకుందాం అన్నారు.తను నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు దగ్గరవుతున్న సందర్భాలను ఓర్చుకోలేక తనపై అక్కసుతో ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారని అశోక్ బాబు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి నేతలు ఆరోపించారన్నారు.

సమావేశంలో ఎంపీపీలు ఎల్లమాటి మోహనరావు, జాలాది రూబెన్, రాపర్ల నరేంద్ర, పార్టీ నాయకులు బొల్లిమంత ఏడుకొండలు, గాజుల మోహన్, దాది సుబ్బారావు,గోపాలం రాము, పెరికల పద్మారావు, విష్ణు మొలకల వెంకటరెడ్డి, దాసరి ముత్తయ్య,గాజుల భాను, తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం : మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నా రాంబాబు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తన విజయాన్ని కాంక్షిస్తూ ఆయన శనివారం పట్టణంలోని 4వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తానని అలాగే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టితో ఉన్నారని అందువల్లనే 500 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల నిర్మించడం జరిగిందని అన్నారు. అలాగే పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేశారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అలాగే ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నా రాంబాబు ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, పట్టణ వైసీపీ అధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ, నాల్గవ వార్డు కౌన్సిలర్ డాక్టర్ సీహెచ్ కనకదుర్గ, రాష్ట్ర బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ అధ్యక్షులు పీఎల్‌పి యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ సయ్యద్ ముక్బుల్‌బాషా, ఊటుకూరి సురేష్, వైసీపీ నాయకులు ఎస్‌కె నజీర్ అహ్మద్, ఎస్‌కె చాంద్‌బాషాలు పాల్గొన్నారు.

మహిళలకు అండగా సీఎం జగన్

- ఎమ్మెల్యే తనయుడు కోనా నిఖిల్

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి మహిళకు అన్నగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అండగా నిలిచి ఆర్థికంగా భరోసా కల్పించారని బాపట్ల ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి తనయుడు కోన నిఖిల్ తెలిపారు. మండలంలోని పేరలి మల్లెలవారిపాలెం గ్రామంలో శనివారం నిఖిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో మీరు ఇచ్చిన మద్దత్తుతో నాన్న గెలిచి బాపట్ల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారని మరోసారి అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామంలో అన్నీ మౌళిక వసతులు కల్పించబడుతాయని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ మల్లెల ఆదాం, పార్టీ నాయకులు ఉన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి : కందుల, మాగుంట

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని మార్కాపురం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి నారాయణరెడ్డి తనయుడు విఘ్నేశ్ రెడ్డిలు కోరారు. శనివారం మండలంలోని అంబాపురం రేగడిపల్లి వాగుమడుగు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి రాఘవరెడ్డి లో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు తాగు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కూటమి అభ్యర్థుల మైన నారాయణరెడ్డిని మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన నారాయణరెడ్డికి రాఘవరెడ్డి విఘ్నేష్‌రెడ్డిలకు ఆయా గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ విజయమే ధ్యేయంగా కృషి చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పర్చూరు: టీడీపీ విజ యమే ధ్యేయం గా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. స్థానిక శ్రీఅద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీ విజయానికి సహకరించాలని, టీడీపీతోనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని ఏలూరి తెలిపారు. మండలంలోని చెరుకూరులో జయహో బీసీ సదస్సులో పాల్గొన్న ఏలూరి బీసీలకు అండగా పార్టీ ఉంటుందని, ప్రత్యేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. పార్టీనాయకులు షేక్ షంషుద్దీన్, మామిడిపాక హరిప్రసాద్, ఏవీ కృష్ణ, గడ్డిపాటి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కారంపూడి సందీప్‌తేజ, కటారి సురేంద్ర, బీజేపీ నాయకులు అడపాల కృష్ణ తదితరులు ఉన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-వెలి గండ్ల : మండలం లోని గోకులం గ్రామంలో 12 ఎస్సీ కుటుంబాలు శనివారం వైసీపీని వీడి టీడీపీలోకి అమరావతి గ్రౌండ్స్‌లో కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సమక్షంలో చేరారు. వీరికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, కార్యనిర్వాహక కార్యదర్శి తాతపూడి జాన్సన్ మాట్లాడుతూ వైసీపీ ఎస్సీలపై వ్యవహరిస్తున్న తీరు నచ్చక టిడిపిలో చేరుతున్నారని అన్నారు. నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ చిలక వెంకటేశ్వర్ రెడ్డి కొండు విజయభాస్కర్ రెడ్డి బండి శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాగర్లమూడి వీఆర్వో మృతి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని జాగర్లమూడి గ్రామ వీఆర్ఓ కాలేషా వలి గుండెపోటుతో మృతి చెందారు. తహసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ విష్ణు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్డీవో రవీంద్ర 50 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతి గల కారణాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సత్యనారాయణ, కిషోర్ తత్తర్ పాల్గొని నివాళులర్పించారు.

కేంద్రంలో మరో మారు బీజేపీనే..

విశాలాంధ్ర-గిద్దలూరు : రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ విజయం సాధించి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రావాలని, రాష్ట్రంలో, గిద్దలూరు అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి అశోక్‌రెడ్డి విజయం సాధించి టీడీపీ ప్రభుత్వం రావాలని తద్వారా దేశ రాష్ట్ర ప్రజలకు అభివృధి సాధ్యం అవుతుందని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి షరీఫ్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ నంద్యాల జిల్లా నందవరం అమ్మవారు చౌడమ్మ దర్శనం చేసుకొని వేడుకున్నారు.

మరోమారు సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: తాటిపర్తి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన వైసీపీ ప్రభుత్వాన్ని మరోమారు దీవించాలని ఆ పార్టీ యర్రగొండపాలెం అభ్యర్థి తాటి పర్తి చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఎర్రగొండపాలెం మండలంలోని నర్సాయిపాలెం బోయినపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందిస్తున్న వాలంటీర్లపై టీడీపీ నాయకులు విమర్శలు చేయడం దారుణం అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని నేరుగా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకుని వెళ్లిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. 2014 ఎన్నికల్లో 606 ఇచ్చి మోసగించిన పచ్చ కూటమికి ఓటు వేస్తే మళ్లీ అన్యాయం చేస్తారని ఆయన ప్రజలను హెచ్చరించారు. యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణాబాయి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా: నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి, కందుల విగ్నేష్ రెడ్డి, జనసేన కనిగిరి ఇంచార్జ్ వరికూటి నాగరాజు పొదిలి మండలంలోని కుంచేపల్లిలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇవే తనకు చివరి ఎన్నికలని ప్రజలు సహృదయంతో ఒక ఛాన్స్ ఇవ్వాలని, గతంలో మార్కాపురం నియోజకవర్గంలో గ్రామాలను, వార్డులను శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేశానని అన్నారు. వచ్చే తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా చేసి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరం సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. మాగుంట రాఘవ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కందుల నారాయణరెడ్డికి, మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ వీడి వైసీపీలోకి 50 కుటుంబాలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొత్తమల్లయ్యపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాలు అబ్బారెడ్డి పార్థసారథి ఆధ్వర్యంలో అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారిలో గంధం లాజర్,తంగిరాల ఇసాక్,తంగిరాల అయ్యన్న,గంధం దేవసామి,ఎర్రజాని కోటేశ్వరరావు,ఎర్రజాని వెంకట్రావు, రోశయ్య, సురేంద్ర,తంగిరాల పోతురాజు, తిమోతి,పెద్ద పోతురాజు, చిన్న పోతురాజు తదితరులకు హనిమిరెడ్డి పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సార్వత్రిక ఎన్నికలలో అద్దంకి గడ్డపై వైసీపీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనకు మరొకసారి ప్రజలంతా పట్టం కట్టాలన్నారు.అన్ని వర్గా ప్రజలకు మంచి జరగాలన్న అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాధ్యమన్నారు.అధికారం కోసం పాకులాడుతున్న కూటమికి ఓటుతో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు.మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను బాపట్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్ ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

టీడీపీలోకి జీకే కుటుంబం

విశాలాంధ్ర - బాపట్ల : కాంగ్రెస్‌తో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి బీజేపీ మినహా అన్నీ పార్టీల్లో కొంతకాలం కొనసాగిన గాళ్ల కోటేశ్వరరావు నాయుడు (జీకే నాయుడు) శనివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ నుంచి ప్రజారాజ్యం పార్టీ, టీడీపీ, జనసేన, వైసీపీలో కొనసాగుతూ టీడీపీలో చేరారు. జీకే సతీమణి గాళ్ల విజయ నిర్మల బాపట్ల మండలం కొండుబొట్లవారిపాలెం పంచాయతీ సర్పంచ్‌గా పని చేశారు. వారితో పాటు బడుగు లుథియ, నక్కా రోశయ్య, దొప్పల జయమ్మ, శ్రీనివాసరావు చేరారు.

మహిళల ఉపాధికి సహకారం

విశాలాంధ్ర - కర్లపాలెం : మహి ళల స్వయం ఉపా ధికి సహకారం అందిస్తున్నట్లు రాక్ చర్చ్ మినిస్ట్రీస్ పాస్టర్ కే ఎడ్వర్డ్ తెలిపారు. శనివారం యాజలి గ్రామంలోని రాక్ చర్చ్‌లో 10 మంది నిరుద్యోగ స్త్రీలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఉయ్యూరుకు చెందిన రెహబాత్ మినిస్ట్రీస్ ఉచితంగా ఈ మిషన్లు పంపిణీ చేసినట్లు ఎడ్వర్డ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు నెలలుగా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చామన్నారు. గ్రామంలోని మహిళల అభ్యున్నతికి తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెహబాత్ మినిస్ట్రీస్ స్థాపకులు ఎం.కాంతారావు, పాస్టర్ రత్నరాజు, పాస్టర్ కరుణాకర్ శాస్త్రి పాల్గొన్నారు.

సమతా సైనిక్ దళ్ సభ్యులను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి యాత్ర ను అడ్డుకుంటామని సమతా సైనిక్ దళ్ విజయవాడలో ఇచ్చిన పిలుపుమేరకు పోలీసులు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేష్‌ని హౌస్ అరెస్ట్ చేశారు.పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సమతా సైనిక్ దళ్,ఇతర సభ్యులు గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్ వద్ద మీడియా సమావేశం నిర్వహించడానికి వచ్చిన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రను,ఇతర సభ్యులను పట్టుకొని అరెస్టు చేశారు.

నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : మానవ పుట్టుక నుంచి చావు వరకు అన్ని కార్యక్రమాలలోనూ వృత్తిరీత్యా ఉంటూ సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాయి బ్రాహ్మణులు నేటికీ వెనుకబాటుకు గురికావడం బాధాకరమని వారి అభ్యున్నతికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. శనివారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను నాయి బ్రాహ్మణ సంఘీయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి అవసరమైన పథకాలను అమలు చేయించేందుకు అధిష్టానం దృష్టికి తీసుకుపోయి కృషి చేస్తానని తెలిపారు. కనిగిరిలో తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ ఎన్నికలలోపు నాయి బ్రాహ్మణులకు నివేషణ స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. సంగీత కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, సెలూన్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు కృషి చేస్తానన్నారు. నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తానన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు వద్ద నుంచి ఐదు హామీలను తీసుకోవడం జరిగిందని వాటి అమలుకు అవిశ్రాంత కృషి చేస్తానని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి దోహదపడతాయన్నారు. పదవులతో పని లేకుండా ప్రజా సేవే లక్ష్యంగా కనిగిరి కనకగిరిగా మార్చేందుకు పాటు పడడం జరుగుతుందని తెలిపారు. తొలుత నాయి బ్రాహ్మణ సంఘీలు నేల తాళాలతో సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి మద్దతు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, టిడిపి జిల్లా సాధికార కమిటీ కన్వీనర్ పాలూరు సత్యం, సభ్యులు పిల్లుట్ల సుధాకర్, కొణిదల మోహన్ రావు, పసుపుల శివరాం, రాయపాటి నాగరాజు, పథకమూరి రమేష్, ఈదర చిరంజీవి, ఈదర రవికుమార్, కనిగిరి నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పాలూరి శివప్రసాద్, రాచర్ల వెంకటనారాయణ, చింతలపూడి వాసుదేవరావు, పచ్చవ చంద్రశేఖర్, చింతలపూడి తిరుపాలు, డి కాశయ్య, చింతలపూడి చిన్న వెంకటసుబ్బయ్య, పెరుగుపల్లి తిరుపతయ్య, పట్టేపురపు అక్కమ్మ, కనిగిరి మనోహర్ రావు, ఈదర వెంకటేశ్వర్లు,చెరుకూరి కాశయ్య, రాజమహేంద్రవరపు మురళి, ఈదర కోటయ్య, పథకమూరి నారాయణ, గుడిపాటి శ్రీను, భోదనం ముని, ఈదర శ్రీనివాసులు, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, వివిఆర్ మనోహర్‌రావు, షేక్ ఫిరోజ్, కోట సురేష్, కొలిపర్తి మారుతి, అన్నవరపు రమణయ్య, ఈర్ల విజయ రామరాజు, చెరుకూరి నరసింహారావు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - బాపట్ల : రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు,ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో జిల్లా పోలీస్ అధికారులు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.బాపట్ల సబ్‌డివిజన్ పరిధిలోనే పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక గ్రామాలలో,అదేవిధంగా చీరాల సబ్ డివిజన్ పరిధిలోనే చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు అధికారులు కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.అనంతరం ఆ ప్రదేశాలలో అక్రమ మద్యం,నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువుల అక్రమ రవాణా జరగ కుండా కట్టడి చేసేందుకు వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలకు అండగా పోలీస్ శాఖ ఉన్నదని భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని,ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఇంటర్ ఫలితాల్లో పిఎన్‌సిఎ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఇంటర్ పరీక్ష ఫలితాలలో పిఎన్‌సిఎ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారని కరస్పాండెంట్ గీతా రాణి ఓ ప్రకటనలు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలు డి జ్యోతిక 916 మార్కులు జూనియర్ ఇంటర్ ఎంపీసీలో జీవన్ క్రాంతి 420 డి హర్షిత 412 కె యుగంధర్ 406. మార్కులు సాధించారు జూనియర్ వెటర్నరీ కోర్సులో పల్లిపాటి స్వాతి 465 .మల్లపుని తిరుపతమ్మ 459. టీ గాయత్రి 456. సాధించారు 13 మంది విద్యార్థులు 400 పైగా సాధించి సీనియర్ డైరీ కోర్సు లో గుల్సాన్ 497 జి పూజితకు 919 దాసరి హారికాకు 909 కళాశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ పి శ్రీనివాసరావు నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన నవీన్

విశాలాంధ్ర - వేటపాలెం : వేటపాలెంకు చెందిన దాసరి నవీన్ కుమార్‌ను సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు గొర్రెపాటి రవికుమార్ కాటి మార్కు ఆధ్వర్యంలో పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈయన గతంలో వేటపాలెం మండలంలో దేశాయిపేట-1లో వైయస్సార్సీపి కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు.సామాజిక కార్యక్రమాలలో ముందుండి చురుకుగా పాల్గొంటారని,దాసరి నవీన్ కుమార్ చేరికతో పార్టీకి బలం చేకూరిందని ఆ పార్టీ నాయకులన్నారు.రాబోయే ఎన్నికలలో బహుజన పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపుకై కృషి చేస్తామని వారన్నారు.పార్టీకి నా వంతు కృషిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని దాసరి నవీన్ కుమార్ అన్నారు.

టీడీపీతోనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికులకు సరియైన జీవనోపాధి లభించేది అని తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య అన్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెదేపాదేనని తెలిపారు.చీరాల ముంతావారి సెంటర్ లో భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమిని అధికారంలోకి తెచ్చుకొని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకుందాం అనే నినాదంతో బెంగ కూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో కామధేను కాంప్లెక్స్‌లో ప్రచారం నిర్వహించారు. చీరాల నియోజకవర్గ శాసనసభ్యునిగా మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ల గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు గౌరీ అమర్‌నాథ్ మాట్లాడుతూ చీరాలలో కుందేరు బాగుపడాలన్నా,టెక్స్ టైల్ పార్క్ రావాలన్నా,ఉద్యోగ వ్యాపార, వాణిజ్యం అభివృద్ధి చెందాలన్నా చీరాలలో మద్దులూరి మాలకొండయ్యని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. రేపల్లెలో నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశంలో చీరాల జనసేన పార్టీ నాయకులు మామిడాల శ్రీనివాసరావు,గూడూరు శివరామ ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బెంగుళూరు టిడిపి ఫోరం ప్రతినిధులు, మూడు పార్టీల స్థానిక నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొండెపి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

- సమర్థుడైన సురేష్‌ను గెలిపించుకుందాం
- వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి

విశాలాంధ్ర-శింగరాయకొండ : కొండెపి నియోజకవర్గం వైసిపికి బలమైన నియోజకవర్గం, కేవలం మన నిర్లక్ష్యం కారణంగా ఒక సంస్కారం లేని వ్యక్తిని రెండుసార్లు ఎమ్మెల్యేగా పంపారు. పదిసంవత్సరాలు ఇబ్బంది పడ్డారు... ఇకనైనా ఆలోచించి వైసిపిని గెలిపించుకుందామని వైసిపి ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. కొండెపి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తాను, మంత్రి సురేష్ తీసుకుంటామని, కార్యకర్త కాలికి గాయమైనా స్పందించి న్యాయం చేస్తామని, అలసత్వం వీడి రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించి కొండెపి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి జగన్‌కు బహుమానంగా ఇద్దామని చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. స్థానికంగా దేవి సీ ఫుడ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలోజరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి కార్యకర్తల్లో ఉత్సాహం నింపే పనిలో విజయవంతం అయ్యారు. చిన్నచిన్న పొరపాట్లతో వైసిపి అభ్యర్థులను ఓడించి ఓ సంస్కారిని రెండుసార్లు అసెంబ్లీకి పంపారని, అయన జగన్‌ను ఇష్టారీతిగా మాట్లాడతారు, స్పీకర్ కుర్చీ లాగేస్తాడని అతను ఎమ్మెల్యే స్థాయికి తగని మనిషి అని పరోక్షంగా ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామిపై సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రి మరోసారి కావడం ఖాయమని, పది సంవత్సరాలు ఇబ్బంది పడిన తరువాత కూడా కొండెపిలో వైసిపి శాసనసభ్యుడు లేకపోతే కనీసం ఎమ్మార్వో ఆఫీసులో కూడా మనకు విలువ ఉండదని చెవిరెడ్డి అన్నారు. సమర్థుడైన సురేష్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నారని, తాను ప్రభుత్వం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు ఎలా చేయాలో పరిశోధించి డాక్టరేట్ పొందిన వ్యక్తి అని చెవిరెడ్డి అన్నారు. కొండెపి నియోజకవర్గంలో ప్రతి పల్లెటూరును అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత రెండు ఎన్నికల్లో జరిగిన పొరపాట్లకు ఇపుడు తావు ఇవ్వవద్దని విబేధాలను పక్కనబెట్టాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సురేష్‌తో పాటు, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న గౌస్

విశాలాంధ్ర - ఒంగోలు: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఆర్ గౌస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల శెట్టి సౌమ్య ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని సంతపేట అన్నవరప్పాడు కాలనీలలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇదా సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గౌస్ ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించడం జరిగింది ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోవు 9 క్యాలెండర్లను మహిళలను లక్ష అధికారులను చేసే క్రమంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే మహాలక్ష్మి పథకం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ గౌస్ మాట్లాడుతూ ప్రతి సమస్య మీద పూర్తి అవగాహన ఉందని తనను గెలిపిస్తే ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సుదర్శన రవి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి కిషోర్, ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియో,షేక్ కరీం బాషా,దండుపాలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

16న సర్వే పరీక్ష

విశాలాంధ్ర - చీరాల : ఏప్రిల్ 16న నిర్వహించబోయే రాష్ట్రస్థాయి అభ్యసన సాధన సర్వే పరీక్ష విద్యార్థుల స్థాయి నైపుణ్యాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని మండల విద్యాశాఖ అధికారి పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు.శనివారం ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్‌లో చీరాల డివిజనల్ స్థాయి పదమూడు మండలాల సీఆర్పీలు,ఫీల్డ్ ఇన్విజిలేటర్ లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన లోపాలను అర్థం చేసుకోవడంలో ఈ సర్వే పరీక్ష ఉపయోగపడుతుందని అభ్యసన ఫలితాలను పాఠశాలల వారీగా విశ్లేషించడానికి,పోల్చడానికి సహాయపడుతుందన్నారు.ఈ పరీక్ష 4వ తరగతి చదువు తున్న విద్యార్థులకు నిర్వహిస్తారని ఇంగ్లీష్,లెక్కలు,తెలుగు సబ్జెక్టులలో ఈ పరీక్ష ఉంటుందన్నారు.పరీక్ష రెండుసార్లు ఏదైనా రెండు సబ్జెక్టుల కాంబినేషన్‌తో ఉంటుందన్నారు.ఈ రెండు పరీక్షలు 15 నిమిషాల విరామంతో ఉదయం తొమ్మిది గంటల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు ఒక పరీక్ష తర్వాత 10.45 నుండి 12.15 నిమిషాల వరకు రెండవ పరీక్షలు నిర్వహించబడుతుందన్నారు.ఫీల్డ్ ఇన్విజిలేటర్‌లు పరీక్ష జరిగే పాఠశాలకు 8 గంటలకల్లా చేరుకొని విద్యార్థులకు తగు శిక్షణ అందించి ఆ తర్వాత పరీక్షను నిర్వహించాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్‌గా పవని భానుచంద్ర మూర్తి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు,డివిజన్ పరిధిలో ఉన్న పదమూడు మండలాల సీఆర్పీలు ఇతర విద్యా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీలు పూర్తి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేడీ శీలం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని అన్ని బూత్ కమిటీలలో సభ్యుల నియామకం పూర్తి చేసి ప్రభుత్వానికి వివరాలు పంపాలని మాజీ కేంద్ర మంత్రి,బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేడీ శీలం అన్నారు.చీరాలలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు.చీరాల నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ చేరికతో చీరాలలో విజయం సాధిస్తామనే ధీమా వ్యక్తం చేశారు.నియామకాల ప్రక్రియ పూర్తి అయిన తరువాత ప్రచారం,తదితర అంశాలపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ అనుచరులు శీలంకు మద్దతు తెలుపుతూ దుశ్శాలువ కప్పి,పూలమాలలు వేసి,పుష్ప గుచ్ఛాలు అందించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు,నాయకులు ఎస్.కే అలీం బాబు,కర్రెద్దుల సురేష్,మణిబాబు,ఎర్రాకుల శ్రీనివాసరావు యాదవ్, రహమత్ అలీ,విజయ్ కుమార్,బుజ్జిబాబు,రాజశేఖర్, పవన్, హేమచంద్,మాజీ కౌన్సిలర్ లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో వాహనదారులకు ఇబ్బందులు

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌కు వెళ్లవలసిన ట్రావెల్స్ బస్సులు కడప - అమరావతి రాష్ట్రీయ రహదారిపై కొమరోలులోని నాలుగు రోడ్ల కూడలి వద్ద రోడ్డుకు అడ్డంగా వరుసగా నిలబడి ఉండ టంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత పోలీస్ అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం నేలటూరి గొల్లపల్లికి చెందిన 48 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కొందరు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర ముక్కు నరసింహారెడ్డి పార్టీ కండువాను కప్పి సాదారంగా ఆహ్వానించారు. నేలటూరి గొల్లపల్లి పంచాయతీకి చెందిన వైస్ ప్రెసిడెంట్ జిల్లెల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఎనిమిది మంది నుంజల చెన్నయ్య, గూడూరి నాగమణి, కటికల ఎలీసమ్మ, మితుకుల రవి, పల్లపాటి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి కొండలరావు, కటికల ఎస్తేరమ్మ, వీరితో పాటుగా గ్రామస్తులు చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గతంలో ఉగ్ర ఎమ్మెల్యే హయాంలో చేసిన అభివృద్ధితో గ్రామాల అభివృద్ధి చెందాయి అన్నారు. ప్రస్తుతం కూటమి అభ్యర్థి ఉగ్రాన్ని గెలిపిస్తే కనిగిరి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు.

జై భీమ్‌రావ్ భారత్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థిగా పర్రె కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న ఉద్యమ నాయకులు అఖిల భారత దళి త గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్యను జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఖరారు చేశారు. శనివారం నియామక పత్రాన్ని అందజేస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన బాపట్ల పార్లమెంటులో అత్యధిక ఓట్లతో పార్టీని అగ్రస్థానంలో నిల బెట్టాలని కోటయ్యకు సూచించారు. పర్రె కోటయ్య మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి బాపట్ల పార్లమెంటు స్థానానికి నా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన పార్టీ అధినేత శ్రావణ్ కుమార్ కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పరిశీలకులు పరసా సురేష్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీల కు ధన్యవాదాలు తెలియజేశారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. కావున యువకులు మేధావులు విద్యావంతులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అజాతశత్రువు ‘ఆదిమూలపు’

-ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

విశాలాంధ్ర-టంగుటూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి టంగుటూరులో ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కుటుంబంతో 30 సంవత్సరాల నుండి అనుబంధం ఉందని, నేను కూడా మీలాగే వైయస్సార్ కుటుంబానికి పదహారేళ్ళ వయసు నుండి వారి కుటుంబంలో సభ్యుడిగా, ఒక సైనికుడిగా పెరిగానన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేయడానికి ఇక్కడికి వచ్చానని, ఇకనుండి మీలో ఒకడిగా మీతోనే ప్రయాణిస్తానన్నారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కార్యకర్తను ప్రత్యక్షంగా కలుస్తానని తెలిపారు. ఈసారి కొండేపిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురువేసి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ అభ్యర్థిగా, మంచి విద్యావంతుడు, అజాతశత్రువు, ఆదిమూలపు సురేష్ పోటీ చేస్తున్నారని, ఆయనను గెలిపించాలని అన్నారు. గతంలో ఇక్కడి నుంచి ఒక వ్యక్తిని అసెంబ్లీకి పంపించారని అతను పెద్ద చిన్న గౌరవం లేకుండా చట్టసభలలో మాట్లాడుతుంటాడని అటువంటి వ్యక్తిని మరల అసెంబ్లీకి పంపించకూడదని ఎమ్మెల్యే స్వామి పై పరోక్షంగా విమర్శలు చేశారు.

అలివి కాని హామీలు.. అపవిత్ర కలయిక :

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని ఆదిమూలపు సురేష్ అన్నారు. పార్లమెంటు పరిధిలో అన్ని తానై మనకు మార్గదర్శక ఉంటూ పార్టీ నడిపించడంలోనూ, నిధులు సేకరించడంలోనూ పార్టీ సమన్వయం చేసుకోవడంలోనూ ఆయన అంకితభావంతో పనిచేస్తారని అన్నారు. గతంలో ఆయన ఎన్నో పదవులకు వన్నెతెచ్చిన వ్యక్తిని అన్నారు. ఈ ప్రాంతానికి కొత్త కావచ్చు కానీ దేశ విదేశాలలో ఉన్న రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సుపరిచితుడని అన్నారు. ప్రతిపక్షాలవి అలివి గాని హామీలు వారి కలయిక ఓ అపవిత్ర కలయిక అని ఆదిమూలపు సురేష్ పలు విమర్శలు చేశారు. కులాల పరంగా కలుస్తూ కులమే మా బలమని కూటములు కట్టుకుంటున్నారని, మా బలం వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని ఉద్ఘాటించారు. ఐదు సంవత్సరాలలో పేద ప్రజల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి 130 సార్లు బటన్ నొక్కారని, మళ్లీ అవే సంక్షేమ పథకాలు అమలై ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కావాలంటే మనం రెండుసార్లు బటన్ నొక్కాలని అన్నారు. కొండేపి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జేడీ శీలంను గెలిపించాలి

- జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైసిపి టీడీపి పార్టీలు ఎంపీ అభ్యర్థులుగా అనామకులను ఏమి తెలియని వాళ్ళని నియమించారని గత 30 ఏళ్లగా బాపట్ల ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జేడి శీలంను ఎన్నుకుందామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట అంజిబాబు తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట అంజిబాబు నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పు:నర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలంకి ఎమ్మెల్యే అభ్యర్థిగా రాబోతున్న వ్యక్తికి ఓట్లు వేసి బాపట్లను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో జిల్లా వ్యాప్తంగా 400 వాటర్ ప్లాంట్ల నిర్మాణం, 400 పరివర్తన భవనాలను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ వైసీపీ పార్టీ రెండు కూడా బిజెపికి తొత్తులుగా మారి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షులు పఠాన్ రాజేష్ మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీ పాలనలో రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన వల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జేడీ శీలం బాపట్ల పార్లమెంటు పరిధిలో కి ఎన్నో వేలు మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీ, మూడు పార్టీలు కూడా బిజెపికి వంత పాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింత బాబురావు,రవి, పల్లపట్ల శంకర్ రెడ్డి, బక్క రోశయ్య, దండు రేణుక, శీలం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మదర్‌థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని 8వ వార్డు మథర్ థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ నగర్‌లో యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అంబేద్కర్ నగర్ నుండి పాత బస్టాండు పెద్ద అంబేద్కర్ బొమ్మ మీదుగా రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేశామని నిర్వాహకులు చేగూడి మరియదాస్ తెలిపారు. మథర్ థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌లో సాయంత్రం భారీ బహిరంగ సభకి ముఖ్య అతిథిగా బహుజన కెరటాలు రచయిత, అంబే ద్కర్ వాది పల్నాటి శ్రీరాములు పాల్గొంటారని తెలిపారు. అంబేద్కర్‌వాదులు పాల్గొని సభని జయప్రదం చేయాలని కోరారు.

టీడీపీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం గురవాజీ పేట గ్రామపంచాయతీలో ఆదివారం జరిగే టీడీపి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పార్టీ అధ్యక్షుడు రెక్కల రమేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి బాగుంట శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. కనిగిరి అడ్డరోడ్డు నుంచి గురువాజిపేట దాకా భారీ బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. కావున కనిగిరి నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయవలసిందిగా కోరారు.

చీరాల కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన ఎప్పుడు..?

విశాలాంధ్ర - చీరాల : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ చీరాల నియోజకవర్గంలో అభ్యర్థులు ఎవరికి వారు తమదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే అన్ని రాజకీయా పార్టీలు అభ్యర్ధులను ప్రకటించాయి కానీ భారత జాతీయ కాంగ్రెస్ మాత్రం నేటి వరకు అసెంబ్లీ అభ్యర్థి ఎవరనేది ప్రకటించలేదు. ఇటీవల ఉగాది పర్వదినాన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అభిమానుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చీరాలలో భారీ బహిరంగసభ పెట్టి తన అనుచరులతో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో పార్టీలో చేరుతానన్నారు. ఇది ఇలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దేవరపల్లి రంగారావు మాత్రం పార్టీ కష్టకాలంలో పార్టీని ఆంటీ పెట్టుకుని ఉన్నాను చీరాలలో కాంగ్రెస్ పార్టీని పదేళ్లుగా నడిపిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అసెంబ్లీ టికెట్ నాకు కేటాయిస్తుందని నమ్మకం నాకుందని అంటున్నారు. మరి కాంగ్రెస్ అధినేత్రి షర్మిల నామినేషన్ల సమయం దగ్గర పడుతుండడంతో తమ అభ్యర్ధులను ఎప్పుడు ప్రకటిస్తుందో అసమ్మతి నేతలకు ఏ విధంగా నచ్చచెబుతుందోనని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

కరణం వెంకటేష్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం పంచాయతీ పరిధిలోని పద్మనాభునిపేట 40 ఇళ్ళు పురుగులపేట గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి తిరునాళ్లు,నగరోత్సవ సందర్భంగా చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కావూరివారిపాలెం గ్రామ పంచాయితీలో చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ముఖ్య నాయకులను వారి నివాస గృహాలలో కలిశారు. ఆసాది అంకాల రెడ్డి,గవిని శ్రీనివాసరావు,మేడిబోయిన రత్నరెడ్డి, కావూరి రమణా రెడ్డి,కావూరి యదలరెడ్డి,పిట్టు నాగిరెడ్డి,దొరబండ సురేష్, అంకిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పువ్వాడి జన్మదిన వేడుకల్లో దద్దాల

విశాలాంధ్ర-పామూరు : సింగల్ విండో అధ్యక్షులు పువ్వాడి వెంకట సుజాత భర్త మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడీ రాంబాబు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక వైసీపీ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని రాంబాబును సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు మధ్య పువ్వాడ రాంబాబు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, మంచి కంటే మధు తదితరులు రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈవీఎంల పనీతీరుపై శిక్షణ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పోలింగ్ సిబ్బందికి శిక్షణ అందిస్తున్నామని కనిగిరి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ జాన్ ఇర్విన్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి ఆర్డిఓ ఆధ్వర్యంలో ఈవీఎంల పనితీరుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా ఈవీఎం, వీవీప్యాట్‌లపై సిబ్బందికి శిక్షణ అందిస్తున్నామన్నారు. పీఓలకు, ఏపీవోలకు ఈవీఎంలపై సందేహాలను నివృత్తి చేసి ఎన్నికలు సాఫీగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈవీఎం మిషన్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈవీఎంని ఏ విధంగా వాడాలి, ఏ విధంగా పని చేస్తుంది, వాటిలో తాత్కాలిక సమస్యలు తలెత్తితే ఎలా పరిష్కరించాలితోపాటు వారు ఇవ్వాల్సిన ఫామ్స్‌పై వివరించారు. పోస్టల్ బ్యాలెట్ విధానంలో కూడా ఎన్నికల సంఘం ఈసారి సరికొత్త విధానాన్ని అనుసరించిందని, సాధారణ ఓటర్లు లాగానే సిబ్బంది ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకోనున్నారని ఆర్డీఓ తెలిపారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం దొనకొండ మండలం పడమర లక్ష్మీపురం గ్రామం నుంచి వీరపనేని వెంకన్న చౌదరి, వల్లపునేని ఆదినారాయణ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పెమ్మసాని వెంకటేశ్వర్లు, వల్లపునేని సుబ్బారావు, వెంకటస్వామి, భీమినేని వెంకటేశ్వర్లు వారి అనుచరులు 10 కుటుంబాల వారు టిడిపి,బిజెపి,జనసే ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందాలంటే జగనే మళ్లీ సీఎం కావాలి

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికా రంలోకి రావాలని బాపట్ల ఎంపీ నందిగాం సురేష్ తెలియజేశారు. శనివారం మండలంలోని చావలి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రజల చెంతన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావాలని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి వరి కూటి అశోక్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఈ పథకాలను చంద్రబాబు రద్దు చేస్తారని వివరించారు. ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అశోక్ బాబు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆయనతోపాటు జడ్పిటిసి గాజుల హేమలత, ఎంపీపీ యల్లమాటి మోహనరావు, పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు గాజుల భాను ప్రకాష్, గోపాలం రాము, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ గాజుల మోహన్, టెస్ట్ బోర్డ్ చైర్మన్ గోపాలం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దాది సుబ్బారావు, బొల్లిముంత ఏడుకొండలు, డేవిడ్ విజ యకుమార్, దాసరి ముత్తయ్య, గాజుల చినబాబు మార్కె ట్ యార్డ్ డైరెక్టర్ సోమరౌత్ శివ నాగేశ్వరరావు, దాసరి బులికోటయ్య, గోపిశెట్టి పాములు తదితరులు ఉన్నారు.

ప్రజలకు అండగా ఉంటా: భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రైతుబిడ్డ రావెల్ల భాగ్యలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ వ్యామో హంతో రాజకీయాలలోకి రాలేదని, రైతులకు, నియోజకవర్గంలోని ప్రజలకు అండదండగా ఉండేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. బీసీవై పార్టీ తరఫున నాకు ఈ అవకాశాన్ని కల్పించిన బోడె రామచంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. వివిధ పార్టీల నాయకులు ప్రజా వేదికలపై ప్రగల్భాలు పలకడమే తప్ప ప్రజలకు మంచి చేసే యోచనలో ఏ పార్టీ నాయకులు కనిపించలేదని అన్నారు. పశ్చిమ ప్రాంతంలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక మంత్రి ఉండి కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారని ఆమె ఎద్దేవా చేశారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తికాకుండానే వారి ఖాతాలో వేసుకునేందుకు నాయకులు జాతికి అంకితం చేశారని, వెలుగొండ ముంపు గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు అందించకుండా మోసపూరితమైన మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు వేయమని అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ చేసిన మంచి పనులను చూసి చెరకు గుర్తుకు ఓటు వేసి బీసీవై పార్టీకి చేయూతనిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. రాష్ట్రంలో 36 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత బోడె రామచంద్ర యాదవ్ కు దక్కుతుందని ఆమె అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు, యువతకు, ప్రజలకు అందు బాటులో ఉంటూ రైతన్న రాజ్యంగా తీర్చిదిద్దుతామని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని సమస్య లను వెలికి తీసి ప్రజాసేవకే అంకితం అవుతామని భాగ్య లక్ష్మి అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో ప్రచారాన్ని ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో బీసీవై జిల్లా సమన్వయ సారధి పులిమీ ఆత్మ రాములు, బత్తుల కాటంరాజు మేకల పెద్దిరాజు విజయ వర్ధన్ యాదవ్, నక్క నాసర్ యాదవ్ బత్తుల రోశయ్య యాదవ్, ధనంకుల వెంకటేశ్వర్లు యాదవ్ పిట్టమల్ల నాగరాజు, రాజేశ్వరి, భత్తల బాల గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి: బాలాజీ

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి అని ఒంగోలు పార్ల మెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. పార్టీ కార్యాల యంలో బీసీ సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి శాసనసభ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని బీసీ వర్గాలు సహకరించాలన్నారు. గొట్టిపాటి వారసురాలుగా రాజకీయాల్లోకి వచ్చిన ఆమెను అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోయారని రాష్ట్రంలో 31.4% మంది ప్రజలు మద్యం సేవిస్తున్నా ముఖ్యమంత్రి పట్టడం లేద న్నారు. బీసీ కార్పొరేషన్‌లో నిధులను ఇవ్వని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డినే అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ముఖ్యమంత్రి కూడా అయ ననే చెప్పారు. రాష్ట్రంలో 50 శాతం బలహీన వర్గాలే ఉన్నారని వారు తెలుగుదేశం పార్టీ పక్షాన ఉండటం గర్వించదగ్గ విషయం అని చెప్పారు చంద్రబాబు నాయుడు 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వాలంటీర్లకు పదివేల జీతం ఇస్తానని ఇప్పటికే ప్రకటించారని పేర్కొన్నారు.

జయహో బీసీ సదస్సు జయప్రదం చేయండి

దర్శి పట్టణంలో ఈ నెల 16న నిర్వహించే జయహెూ బీసీ సదస్సును జయప్రదం చేయాలని బీసీ వర్గాలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, నెమలయ్య మోడీ వెంకటేశ్వర్లు, బాలయ్య, మరెళ్ల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నా గెలుపునకు సహకరించండి

డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : తెలుగుదేశం పార్టీ కొండేపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పొందూరు గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా వారితో చర్చించి, నా గెలుపుకు సహకరించాలని వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు డివిఎన్ స్వామి, లలిత, తెలుగుదేశం పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పొందూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వార్డులో టీడీపీ అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర-దర్శి : నగర పంచాయతీలోని 10వ వార్డులో టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని చెప్పారు. దర్శి పట్టణ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు వెలకట్టలేనివన్నారు. గత ప్రభుత్వాలు పెండింగ్‌లో ఉన్న డ్రైవింగ్ స్కూల్ మినిస్ట్రీడియం పనులు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, కౌన్సిలర్ పసుపులేటి శేషమ్మ దత్తాత్రేయ, తెలుగు మహిళా నాయకురాలు శోభారాణి, నారాయణ, మధు బీజేపీ నాయకులు తిండి నారాయణ రెడ్డి, బీజేపీ ఇంచార్జి మాడపాకుల శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షులు చాతరాసి కొండయ్య, ప్రోగ్రాం కమిటీ మెంబెర్ చిరంజీవి, నాయకులు పాపారావు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బీసీ సంఘం సెక్రటరీకి పరామర్శ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని ప్రకాశం జిల్లా బీసీ సంఘ సెక్రటరీ ఎస్.కె. భాషాను సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, వారి తనయుడు బాపట్ల జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మెరుగ చందన్ పరామర్శించారు. వీరి వెంట చీమకుర్తి టౌన్ ప్రెసిడెంట్ కిష్టపాటి శేఖర్ రెడ్డి, చీమకుర్తి టౌన్ జెసిసి మంచా శ్రీనివాసరావు, సుబ్బారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా: దద్దాల

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సురక్షితంగా ఉందని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. శనివారం మండలం లోని దాదిరెడ్డిపల్లి, చాట్లమడుగు, వగ్గంపల్లి తదితర గ్రామాలలో మండల నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కనిగిరి అభివృద్ధి కృషి చేస్తా ఆశీర్వదించండి అని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అర్థిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా వగ్గం పల్లిలోని గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, గంట రమణయ్య, సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, గట్ల విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు యూత్ అధ్యక్షుడిగా పవన్

విశాలాంధ్ర-పెడన: మాల మహానాడు కృష్ణాజిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా మద్దాల పవన్ నియమించినట్లు మాల మహా నాడు జాతీయ అధ్యక్షులు నత్త యోనరాజు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పవన్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెనమలూరు నియోజకవర్గం పరిశీలకులు యద్దపల్లి రామ్ సుధీర్, గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదన రావు, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణునికి వెండి కిరీటం బహూకరణ

విశాలాంధ్ర-పెదపారుపూడి : శ్రీకృష్ణ జయంతిని పురస్క రించుకొని మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువుగట్టు సెంటర్లో మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆ కృష్ణ భగవా నునికి స్థానిక సుప్రియ కన్స్ట్రక్షన్ కంపెనీ అధినేత ఎండూరి రవికుమార్ తన సతీమణి గౌరీ సునీత లు వెండి కిరీటం సుమారు 60 వేల రూపాయలు తన సొంత నిధులు వెచ్చించి బహుకరణగా శనివారం శ్రీకృష్ణ భగవానునికి అందించారు. శివార్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, సిహెచ్ రమేష్, సుబ్రహ్మ ణ్యేశ్వర శర్మ ,అర్చకులు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలచే మండల స్థాయిలో అన్న సమారాధన నిర్వహిం చారు. శివార్చకులు లక్ష్మీనరసింహ చార్యులు, సిహెచ్ రమేష్, ఎల్ సుబ్రహ్మణ్యేశ్వర శర్మ మరియు భక్తులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో అన్నవాహికకు శస్త్ర చికిత్స విజయవంతం

విశాలాంధ్ర-ఒంగోలు : లక్ష మందిలో ఒకరికి వచ్చే అతిలేషియా కార్డియా అనే వ్యాధికి విజయవంతంగా వినూత్న పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహించినట్లు హాస్పిటల్ వైద్యులు పేర్కొన్నారు. స్థానిక కిమ్స్ హాస్పిటల్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, డాక్టర్ జగదీష్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 24 సంవత్సరాల వయసు ఉన్న అనంతలక్ష్మి అనే మహిళ గ్యాస్ట్రో ఆస్ట్రాలజీతో ఇబ్బంది పడుతూ హాస్పిటల్‌కు వచ్చారన్నారు. పేషెంట్‌కు అధునాతన అన్ని రకాల వైద్య పరీక్షలు, అన్నవాహిక పీడన పరీక్షలు నిర్వహించి గొంతుకు కడుపులోకి మధ్యలో ఉండే అన్నవాహిక కూరుకుపోయినట్లు గుర్తించామన్నారు. దీంతో పేషంటుకు ఆహారం మింగుడు పడకపోవడం, తిన్న ఆహారం బయటకు రావడం, బరువు పెరగక పోవటం వంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. లక్ష మందిలో ఒకరికి వచ్చే ఈ వ్యాధిని ఎండస్కోపీ పద్ధతిలో ఎటువంటి కుట్లు ఆపరేషన్లు లేకుండా విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. కిమ్స్ హాస్పిటల్‌లో అన్ని రకాల రోగాలకు అత్యాధునిక పరికరాలతో, అతి తక్కువ ధరలతో, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. హాస్పిటల్ సీఈవో అంకిరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం కోసం పెద్దపెద్ద పట్టణాలకు వెళ్లకుండా కిమ్స్ హాస్పిటల్ ఒంగోలులోని అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యం అందిస్తుంది అన్నారు. జిల్లా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రమాదవశాత్తు పూరిగు డిసెకు మంటలు అంటుకొని దగ్ధమైన ఘటన మండలంలోని నేరేడుపల్లి ఎస్సీ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుపల్లి ఎస్సీ కాలనీకు చెందిన గుండాబత్తిన చినమాలకొండయ్య కుటుంబం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ఇంటిలో వంట చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి వారు నివసిస్తున్న పూరి గుడిసెకు అంటున్నాయి. ఇది గమనించిన కుటుంబ సభ్యులు భయంతో బయటకు పరుగులు తీశారు. అక్కడ ఉన్న ప్రజలు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. క్షణాల్లో మంటలు ఇంటిని మొత్తం వ్యాపించడంతో ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక అధికా రులు వచ్చి మంటలను ఆర్పివేశారు. వంట చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు ఎగిసిపడటం కారణంగానే మంటలు చెలరేగి పూరి గుడిసెకు అంటుకున్నాయని అగ్నిమాపక అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో సుమారు రూ 1.50 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

మీ ఇంటి బిడ్డను గెలిపించండి: అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గంపై మమకారంతో తెలుగుదేశం హయాంలో గ్రామాల్లో తాను ఎంతో అభివృద్ధి చేశానని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. శనివారం ఉదయం నుండి కొమరోలు మండలంలో పర్యటిస్తున్న అశోక్‌రెడ్డి దద్దవాడ, తాటిచర్ల, నల్లగుంట్ల, పుల్లారెడ్డి పల్లె, చింతలపల్లె పంచాయతీలలో మహిళలు, అవ్వ, తాతలను ప్రతీ ఒక్కరిని కలుసుకొని గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ తన పర్యటన సాగిం చారు. గతంలో తెలుగుదేశం హయాంలో కొమరోలు మండలంలోని అన్నీ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేశానని, తాగునీటి సమస్య పరిష్కారం చేశానని, పార్టీలకు అతీ తంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించానని, ఏ ఒక్కరోజు కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. తాను ఎల్లప్పుడూ గిద్దలూరులోనే ప్రజలకు అందుబా టులో నివాసం ఉంటానని, ప్రజలకు ఏ సమస్య వచ్చిన తన సాయశక్తుల పరిష్కారం చేసేందుకు ముందుం టానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించి స్థానికుడైన తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి : 2022-24 విద్యా సంవత్సరానికి కృష్ణా, జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల పరిధిలో మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోప్రథమ స్థానం సాధించినట్లు ఆర్ ఐ ఓ పెదపూడి రవికుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కృష్ణాజిల్లాగతమూడు సంవత్సరాలుగా పరీక్షల ఉత్తీర్ణతశాతంలో ప్రథమస్థానంలో నిలిచి హ్యాట్రిక్ సాధించగా మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు సంవత్సరాలుగా జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించిందని వివరించారు. కాగాజనరల్.కోర్సులలో 91.26% ఉత్తీర్ణత సాధించిందని, గత విద్యా సంవత్సరంలో కూడా 73.2%తో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ కళాశాల ప్రధానాచార్యులు కే. ఏ. వి. ఎస్. వి .ప్రసాదశాస్త్రి పేర్కొన్నారు.ఈ ఏడాది కూడా అదే బాటలోనే పయనించడానికి విద్యా బోధనలో సహకరించి విజయం సాధించిన సహ అధ్యాపకులను అభినందించారు.

రేపటి నుంచి వేటకు విరామం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 15 నుండి జూన్ 14 వ తేది వరకు చేపల వేటను నిషేదిస్తూ మత్స్యశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 15 నుండి రాష్ట్రంలోని సముద్రంలో చేపల వేట నిషేదిస్తూ మత్స్యశాఖ అధికారులు యాంత్రిక పడవులు, మోటార్ బోట్లు ద్వారా జరిగే అన్ని రకాల చేపల వేటను 61 రోజుల పాటు నిషేధించారన్నారు. సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు రొయ్యలను సంరక్షించడం వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం ద్వారా మత్స్య సంపదను పెంపొందించేందుకు ఈ నిషేదం విధించా రన్నారు. ఈ మేరకు మత్స్యకారులు సహకరించాలని కోరారు. నిషేద ఉత్తర్వులు ఉల్లంఘించిన బోట్ల యజమానులకు రాష్ట్ర సముద్ర మత్స్య క్రమ బద్ధీకరణ చట్టాన్ని అనుసరించి శిక్ష పడుతుందన్నారు. అలాగే బోట్లు, మత్స్య సంపదను స్వాదీనం చేసుకుని జరిమానా విధిస్తారన్నారు. చేపల వేట నిషేదం సక్రమంగా అమలు అయ్యేందుకు మత్స్యశాఖ కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ, పోలీసులు, న్యావీ, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేస్తామని సూచించారు.

రేపు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.మరియాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేది మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు తుంగల సుమతీ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు అన్ని శాఖల అధికారులు తగు సమాచారంతో సకాలంలో హాజరు కావాలన్నారు. సమావేశానికి గైహాజరైన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి సభ్యులు, పలు శాఖల అధికారులు హాజరు కావాలని ఎం.పి.డి.ఓ చెప్పారు.

కామ్రేడ్ పైలాకు విప్లవ జోహార్లు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కమ్యూనిస్టు విలువలకు, త్యాగానికి, ఆదర్శాలకు నిలువెత్తు రూపం కామ్రేడ్ పైల వాసుదేవరావు జీవితమని, ఆయనను అనుసరించటమే విప్లవకారులు కర్తవ్యంగా తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పైలా వాసుదేవరావు, అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కానూరి వెంకటేశ్వరరావుల వర్ధంతి సందర్భంగా వారికి నివాళు లర్పించే కార్యక్రమం శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం, ఆచరణ పట్ల ఎక్కడ వెనుతిరగకుండా విప్లవమే జీవితం గా పైలా ముందుకెళ్లారన్నారు. ప్రతిఘటన పోరాటాన్ని నిర్మిం చడంలో, ఇతర విప్లవ సంస్థలను ఏకం చేయటంలో కామ్రే డ్ పైలా పాత్ర గణనీయమన్నారు. శ్రీకాకుళం సాయుధ పోరాటంలో దాదాపు 300 మంది అమరత్వం పొందుతు న్నప్పటికీ, కార్యకర్తలలో మనోధైర్యం సడలి పోకుండా ధైర్యం నింపారన్నారు. అటువంటి కామ్రేడ్ మరణించడం భారత విప్లవోద్యమానికి తీవ్ర నష్టం అన్నారు. కళకళ కోసం కాదు కల ప్రజల కోసమని చాటి చెప్పిన అరు ణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం సాయుధ పోరాటం నుంచి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటం వరకు కామ్రేడ్ కానూరి పాటలేని ఉద్యమమే లేదన్నారు. ఎమర్జెన్సీ చీకటి పాలనను, నిరంకుశత్వాన్ని ఖండిస్తూ రాజ్య హింసని చీల్చి చెండాడారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రకాశం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిఎస్ సాగర్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న, పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు రామ్మోహన్ రెడ్డి, నాగరాజు ప్రగతిశీల మహిళా సంఘం నాయకుల పద్మ, లలిత, పిడిఎస్యూ నాయకులు అన్వేష్ పాల్గొన్నారు.

సంతనూతలపాడు కాంగ్రెస్ అభ్యర్థిగా విజేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలపర్తి విజేష్ కుమార్ పోటీ చేస్తున్నట్లు అతని తండ్రి మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. ఒంగోలులోని తన నివాసంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి విజేష్ కుమార్ మాట్లాడుతూ తమది గొప్ప రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అన్నారు. సొంత నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం ఆనందంగా ఉందన్నారు. తలపై నమ్మకం పెట్టి పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నమ్మకాన్ని నిలబెడతానన్నారు. తనకు సీటు రావడానికి సహకరించిన గిడుగు రుద్రరాజు, కొప్పుల రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఈద సుధాకర్ రెడ్డి, బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేడీ శీలం లకు కృతజ్ఞతలు తెలిపారు. అన్న నువ్వు గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-పీసీపల్లి : టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి భవిష్యత్తు గ్యారెంటీ లభిస్తుందని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మండలంలోని గుంటూరు లింగన్నపాలెం ఎస్సీ కాలనీ పెదవరిమడుగు పోతవరం గ్రామ పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీనివాసులురెడ్డి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ 133వ జయంతిని కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఘనంగా నిర్వ హించాలని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం: డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : బీసీల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమైందని ఆ పార్టీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిరగలదిన్నెలో బీసీ జయహో సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా బీసీల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, ఆ పథకాలను చంద్రబాబు ప్రభుత్వంలో కూడా కొనసాగించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బిసిల సంక్షేమ పథకాలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు నాయుడు రెట్టింపు సంక్షేమ పథకాలను బీసీలకు అమలు చేస్తారన్నారు. కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు, పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వంటేరు నాగేశ్వరరావుతో పాటు 33 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి కండవలు కప్పి పార్టీలోకి సాదరంగా నరసింహారెడ్డి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర టిడిపి బి.సి సెల్ ఉపాధ్యక్షులు మొరుబోయిన గంగ రాజు, మండల బి.సి సెల్ అధ్యక్షులు దేగ నాగరాజు, స్థానిక బూత్ కమిటీ ఇంఛార్జ్ ఆవుల రమణమ్మ, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురు బ్రహ్మం, వంటేరు నాగరాజు, టిడిపి, జనసేన, బిజెపి. మండల, గ్రామ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీలోకి ఎంపీటీసీ సభ్యుడు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఇన్చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కంభం మండలం నర్సిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్దనల్లకాల్వ ఎంపీటీసీ సభ్యుడు పల్లెబోయిన లక్ష్మీనారాయణ యాదవ్ అధికార వైసీపీకి గుడ్ బై చెబుతూ నర్సిరెడ్డిపల్లె గ్రామంలోని 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాడు తెలుగుదేశం హయాంలోనే గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని, మళ్లీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అశోక్‌రెడ్డి గెలవాలని, గిద్దలూరు అసెంబ్లీ, ఎంపీ స్థానాలకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు తామంతా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిలో చేరిన నాలి ఆవులరాజు, జింకా చిన్న తిరుపతి, పందనబోయిన శివ యాదవ్, జింకా ఆవులయ్య, సూరె రాఘవ, మద్దు పరమేష్, మద్దు ఈశ్వరయ్య, ఓబులదిన్నె వెంకటరమణ, సంఘాల కృష్ణ, పల్లెబోయిన మాలకొండయ్య, అద్దంకి శ్రీకాంత్, గుర్రపుశాల నారాయణ, మారెబోయిన రంగస్వామి, మరియు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్లుగా మీతోనే ఉన్నాం: బూచేపల్లి

విశాలాంధ్ర-దొనకొండ: గత 20 ఏళ్ళుగా పదవి ఉన్నా, లేకున్నా దర్శి నియోజకవర్గ ప్రజల కష్ట నష్టాలలో బూచేపల్లి కుటుంబం సహకారిగా, తోడుగా ఉంటుంటా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో శనివారం రాత్రి జరిగిన మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథంపై మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో పదవి ఉన్నా లేకున్నా సొంత నిధులతో పలు అభివృద్ధి పనులు చేస్తూ స్థానికంగా నివాసం ఉన్నామని, ఇతర పార్టీలలో నాయకులు చుట్టపు చూపుగా అలా వచ్చి వెళ్ళే వారే తప్పా స్వంత నియోజకవర్గంలా నిలిచిన వారు లేరని, ఈ విషయాన్ని ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారన్నారు. ఈ నెల 18వ తేది తాము నామినేషన్ వేస్తున్నందున పెద్ద ఎత్తున ప్రజలంతా తరలి వచ్చి ఆశీర్వదించాలని కోరారు. సుభిక్షమైన జగనన్న పాలన తిరిగి రావాలంటే ఎమ్మెల్యేగా తమను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజా అభివృద్ధే లక్ష్యంగా పని చేసే బూచేపల్లి కుటుంబం నుండి పోటీ చేస్తున్న తమ కుమారుడు శివప్రసాద్‌రెడ్డిని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ జడ్పీ ఛైర్మన్ వెంకాయమ్మ ప్రజలకు నమస్కరించి కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, కాలూరి రమణయ్య, చెన్నుబోయిన గురుమూర్తి, వల్లపునేని వీరయ్యచౌదరి, దాసరి చిన్నబాబు, ఐనోలు వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలి రండి

విశాలాంధ్ర-దొనకొండ: ఈ నెల 18వ తేది దర్శి నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేద్దామని, నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలంటూ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గంగదేవిపల్లి, ఎన్ఎస్‌పల్లి, సంగాపురం, వెంకటాపురం, ఇండ్లచెరువు, భూమనపల్లి, మంగినపూడి, రామాపురం, లక్ష్మీపురంలో ఆయన శనివారం పర్యటించి గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కాసేపు ముచ్చటించారు. మీ అందరి ఆదరణతో గెలుపొందిన తర్వాత గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట మండల ఇన్‌చార్జ్ కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, గుంటు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక, లౌకిక, ఆదేశిక సూత్రాల పరిరక్షణకు ముందుకు రావాలి

వీక్షణం పత్రిక ఎడిటర్ వేణుగోపాల్ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అంబే ద్కర్ జయంతి, కారల్ మార్క్స్, భగత్ సింగ్, చండ్రా రాజేశ్వరరావు వర్ధంతి సభలు శాస్త్రీయ, సామ్యవాద అధ్య యన వేదిక ఒంగోలు వారి ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో వేదిక కన్వీనర్ ఎం.వెంకయ్య అధ్యక్షతన సభ- చర్చా వేదిక నిర్వహించారు. ఈ సభలో "భారత రాజ్యాంగ పరిరక్షణ నేటి భారతదేశం"అనే అంశంపై వేణుగోపాల్ సభను ప్రారంభిస్తూ రాజ్యాంగంలో ప్రజా అనుకూల, ప్రజా వ్యతిరేక అంశాలు ఉన్నాయని పాలకులు తమకు అనుకూలంగా అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి ప్రజాస్వామిక ఉద్యమాలను అణిచివేయడానికి రాజ్యాంగంలో ఉన్న బలహీనతలను పాలకులు ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. స్వేచ్ఛ సమానత్వం సర్వభౌమాధికారం లక్ష్యాలను రాజ్యాంగం నిర్దేశించిందని వాటిని సక్రమంగా అమలు జరగడం లేదని, ప్రజాస్వామిక ఉద్యమకారులను విచారణ లేకుండా సంవత్సరాల తరబడి జైళ్లల్లో నిర్బంధిస్తున్నారని వేణుగోపాల్ విమర్శించారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మతతత్వ విధానాలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నదని అందువలననే దేశంలో రాజ్యాంగాన్ని మార్చాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే వాదనలు ముందుకు వచ్చాయని అందుకే రాజ్యాంగాన్ని తులనాత్మకంగా పరిశీలించాలని కోరారు. ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిరెడ్డి హనుమంత రెడ్డి మాట్లాడుతూ చండ్రా రాజేశ్వరరావు ఆదర్శనీ యుడని నిత్యం పేద అట్టడుగు బడుగు వర్గాల ప్రజలు ఎదుర్కొన్నా సమస్యలపై పోరాటం సాగించాడని అందుకే ఆయన నేటి తరానికి ఆదర్శనీయుడని అన్నారు. భారత పార్లమెంటరీ వ్యవస్థను, మతోన్మాదుల కుట్రలను గురించి హనుమంత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు, వామపక్ష అభిమానులు పాలు రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు అంశాల పై చర్చలు జరిపారు.